# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 184 ఆదివారం 15- 03 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు

మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు

మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో

అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు

క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం

సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## గ్యాస్ సరఫరా పై సీఎం చంద్రబాబు ఫోకస్

# మంత్రులతో చర్చ...



**అమరావతి, మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు(శనివారం) టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్యాస్ సరఫరా అంశంపై వివరంగా చర్చించారు. ప్రస్తుత పరిస్థితులను ముఖ్యమంత్రికి మంత్రి పయ్యావుల కేశవ్వి వరించారు. ఉదయం 11:30 గంటలకు గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ భేటీ అవుతున్నట్లు సీఎంకు మంత్రులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని అన్ని ఎఫర్ట్స్ పెట్టి సమస్య లేకుండా ప్రయత్నాలు చేయాలని సీఎం ఆదేశించారు. హోటళు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు చంద్రబాబు సూచనలు ఇచ్చారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా చూడాలని మంత్రులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్యాబినెట్ సబ్ కమిటీలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు ఉన్నారు. ఈరోజు ఉదయం 11:30 గంటలకు సివిల్ సప్లై భవనంలో మంత్రుల సమావేశం జరగనుంది.




## పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదు: కేంద్రం

**ఇంటర్నెట్ డెస్క్:** కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని భరోసా ఇచ్చింది. కంగారు పడి కొనుగోళ్లకు దిగవద్దని ప్రజలకు సూచించింది. సాధారణ కంటెయినర్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం ప్రమాద కరమని హెచ్చరించింది. తమిళనాడులో ఒక పెట్రోల్ బంక్ నుంచి సాధారణ కంటెయినర్‌లో పెట్రోల్ తరలించిన వైనం తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఈ సూచన చేస్తున్నట్టు తెలిపింది. ఇలాంటి చర్యలతో భద్రతాపరమైన ముప్పు పెరుగుతుందని హెచ్చరించింది. ఇలా పెట్రోల్‌ను విక్రయించిన రిటైల్ ఔట్‌లెట్‌పై తగిన చర్యలు తీసుకున్నామని కూడా పెట్రోలియం శాఖ వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ విక్రయాలకు సంబంధించి పెట్రోల్ పంప్‌లు, డీలర్లకు భద్రతాపరమైన మార్గదర్శకాలు జారీ చేశామని కూడా కేంద్రం

2లో



## మాట ఇచ్చాం.. పనులు చేస్తాం..

## గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా

**అమరావతి, మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మార్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు. కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం. పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం. కానీ, నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు. నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్..

### అలా చేస్తే కఠిన చర్యలు తప్పవు: ఏపీ మంత్రులు



**అమరావతి, మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొనగా, మంత్రి నాదెండ్ల మనోహర్ జూమ్‌లో పాల్గొన్నారు. ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై అధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. సమావేశం అనంతరం మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ప్యానిక్ అవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరాలో కొంత ఇబ్బంది ఏర్పడుతోందని మంత్రులు తెలిపారు. కానీ, రాష్ట్రంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా యాక్షన్ టీమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇండియాలో గ్యాస్ ప్రొడక్షన్‌ను పెంచిందన్నారు. హాస్పిటల్స్, హాస్టల్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. డొమెస్టిక్ సిలిండర్లు ఎక్కడా ఎఫెక్ట్ కాకుండా చూస్తున్నామని మంత్రులు వెల్లడించారు. ప్రజలు గ్యాస్ రాదేమోనని ఆందోళనతో 70 - 80 శాతం ముందస్తు బుకింగ్‌లు చేస్తున్నారని మంత్రులు వివరించారు.

2లో



### గ్యాస్ సరఫరాపై వదంతులు నమ్మొద్దు:

## హోం మంత్రి అనిత

**విశాఖపట్నం, మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీలో గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత గురించి ఆందోళనలు తలెత్తుతుండటంతో రాష్ట్రంలో ఏవిధమైన సంక్షోభం రాకుండా చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు.

ఆర్టీజీఎస్ రాష్ట్రానికి గుండెలాంటిదిగా హోంమంత్రి పేర్కొన్నారు. అధికారులకు సీఎం చంద్రబాబు తగిన

2లో

### నవరత్నాలు కాదు అప్పుల రత్నాలు ఇచ్చారు..

## జగన్‌పై ఎమ్మెల్యే మాధవి ఫైర్



**అమరావతి, మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనపై గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. గంటల తరబడి జగన్ మీడియా ముందుకు వచ్చి సోది చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. జగన్ నిజాలు మాట్లాడితే బాగుండేదని.. ఆయన పాపాల భారాన్ని కూటమి ప్రభుత్వంతోపాటు ప్రజలూ మోస్తున్నారని మండిపడ్డారు.

2లో



### గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు:

## మంత్రి నారాయణ

**అమరావతి, మార్చి 14 క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతిలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ఈ పనులు ప్రారంభించిన

2లో

### యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు సృష్టిస్తున్న కాంగ్రెస్...

## అస్సాంలో ప్రధానమంత్రి మోదీ




2లో

# పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదు: కేంద్రం

పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఇక గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్ల విషయంలో నెలకొన్న భయాందోళనలపై ఐటీవల మార్కెటింగ్ ఆయిల్ రిఫైనరీ విభాగం జాయింట్ సెక్రెటరీ కూడా స్పందించారు. ఎల్‌పీజీ డెలివరీల్లో ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. గ్యాస్ ఉత్పత్తిని భారతీయ రిఫైనరీలు 30 శాతం మేర పెంచాయని అన్నారు. గృహ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్టు తెలిపారు. ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు బదిలీ చేసింది. కీలక రంగాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా జరిగేలా మార్గదర్శకాల రూపకల్పన, అమలు బాధ్యతలను రాష్ట్రాలకు బదిలీ చేసింది.

## తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్.. అలా చేస్తే కఠిన చర్యలు తప్పవు: ఏపీ మంత్రులు

డొమెస్టిక్ సిలిండర్లు ఎక్కడా ఎఫెక్ట్ కాకుండా చూస్తున్నామని మంత్రులు వెల్లడించారు. ప్రజలు గ్యాస్ రాదేమోనని ఆందోళనతో 70 – 80 శాతం ముందస్తు బుకింగ్‌లు చేస్తున్నారని మంత్రులు వివరించారు. అందువల్ల అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల వరకు బుకింగ్ సమయం పడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే గ్రామాల్లో డబుల్ సిలిండర్ విధానం 32 రోజుల్లో సప్లై చేస్తున్నారని చెప్పారు. ఆయిల్ కంపెనీల ప్రతినిధులకు బ్లాక్ మార్కెటింగ్ చేస్తే ఊరుకోమని సీరియస్ వార్నింగ్ ఇచ్చామని తెలిపారు. ఓటీపీ లేకుండా సిలిండర్ ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆల్టర్నేటివ్ సప్లై చైన్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రులు తెలిపారు. హోటల్స్‌ను రొటేషన్ పద్ధతిలో ఓపెన్ చేయాలని అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారన్నారు. టైమింగ్స్ తగ్గించడం కూడా దీనిలో భాగమని చెప్పారన్నారు. గతంలో చంద్రబాబు చెప్పిన పైప్డ్ గ్యాస్ ఇప్పుడు నగరాల్లో వరంగా మారిందని అన్నారు. ఎక్కడైనా సిలిండర్ బుకింగ్ ఆన్‌లైన్‌లో జరగాలని, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానం అమలు చేయాలని ఆయిల్ కంపెనీలకు సూచించామని మంత్రులు తెలిపారు. ప్రజల నష్టం, కష్టాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని చెప్పారు. గతంలో బొగ్గుతో నడిపే బట్టీలు తిరిగి ప్రారంభిస్తున్నామని హోటల్ యజమానులు చెబుతున్నారని అన్నారు. స్టాండర్డ్ మెనూ ప్రకారం సర్వ్ చేయాలని చాలా హోటల్స్ నిర్ణయించాయని వివరించారు. అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దేవాలయాల్లో ప్రసాదాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్ ఏర్పడుతోందని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు హెచ్చరికలు జారీ చేశారు.

# గ్యాస్ సరఫరాపై వదంతులు నమ్మొద్దు: హోం మంత్రి అనిత

ఆదేశాలు జారీ చేశారన్నారు. గ్యాస్ సరఫరా సాఫీగా సాగేలా చూస్తున్నట్లు హోంమంత్రి వివరించారు. దయచేసి వదంతులను నమ్మొద్దని ప్రజలను కోరారు. గ్యాస్ సరఫరాపై సామాజిక మాధ్యమాల్లో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి అనిత తెలిపారు.

అప్పన్నను దర్శించుకున్న హోంమంత్రి

ఈరోజు(శనివారం) ఉదయం సింహాచలం అప్పన్న స్వామిని హోం మంత్రి అనిత దర్శించుకున్నారు. చందనోత్సవం, స్వామివారి కళ్యాణోత్సవం నేపథ్యంలో అధికారులు, అర్చకులతో ఏర్పాట్లపై చర్చించారు. గత సంవత్సరం చందనోత్సవానికి 1,20,000 మంది భక్తులు స్వామివారి దర్శనానికి రావడం జరిగిందని హోంమంత్రి తెలిపారు. ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఈనెలాఖరిలో మంత్రుల బృందం చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్షించనున్నట్లు తెలిపారు. సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

## యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు సృష్టిస్తున్న కాంగ్రెస్... అస్సాంలో ప్రధానమంత్రి మోదీ

సిల్చార్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలో యుద్ధ ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు

సిల్చార్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలో యుద్ధ ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు

## నవరత్నాలు కాదు అప్పుల రత్నాలు ఇచ్చారు.. జగన్‌పై ఎమ్మెల్యే మాధవి ఫైర్

అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం జగన్ హయాంలో చేసిన అప్పుల కుప్పపై శ్వేతపత్రం విడుదల చేసిందని తెలిపారు. కాగ్ అని సరిగ్గా పలకలేని వాళ్లు గంటల తరబడి ప్రెస్‌మీట్లు పెట్టి మాట్లాడుతున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో కాగ్‌కు తెలియకుండా కార్పొరేషన్లను తాకట్టుపెట్టి చేసిన అప్పులకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నవరత్నాలు ఇవ్వలేదు కానీ రూ.9లక్షల కోట్లకు పైగా అప్పుల 'రత్నాలు' ప్రజలకు ఇచ్చారని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కామ్‌లు చేయడానికే నవరత్నాలు అనే పేరుతో ప్రజాధనాన్ని దోచేశారని ఆరోపించారు. ఎవరి జేబులు నింపుకోవడానికి అప్పులు చేశారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక తల్లికి ఇద్దరు పిల్లలుంటే ఒకరికే అమ్మఒడి ఇచ్చి మరొకరికి అన్యాయం చేశారని ఆమె విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి రూపాయికి లెక్క చెబుతోందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. జగన్‌కు సమాధానం కావాలంటే అసెంబ్లీకి రావాలని సూచించారు. వైసీపీ హయాంలో ప్రతిదీ కల్తీ అయ్యిందని, భగవంతుడి ప్రసాదాన్నీ భయం, భక్తి లేకుండా కల్తీ చేశారని ఆరోపించారు.

హత్యలు, కుట్రలు, దోపిడీలు చేస్తారని.. కానీ ఎవరూ మాట్లాడకూడదని కోర్టుల చుట్టూ తిరుగుతారని వైసీపీపై ఎమ్మెల్యే తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారం కోసం సొంత బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసి, ఆ హత్య గురించి మాట్లాడకూడదని గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్న ఘనత జగన్‌దని వ్యాఖ్యానించారు. జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో తిరుమల లడ్డూను కల్తీ చేసి లక్షలాది భక్తుల ఆరోగ్యం, విశ్వాసాన్ని నాశనం చేశారని ఆగ్రహించారు. ఆ పాపం బయటపడుతుంటే 'ఎవరూ మాట్లాడకూడదు' అని సుప్రీంకోర్టు మెట్లు ఎక్కి మొట్టికాయలు తిన్నారని వైసీపీపై విమర్శలు గుప్పించారు. వైసీపీ పిటిషన్ కేవలం క్రిమినల్ కేసులో నిందితులను రక్షించడానికి చేసిన పనికిమాలిన ప్రయత్నమని సుప్రీంకోర్టు కొట్టేసిందని పేర్కొన్నారు. కల్తీ నెయ్యిపై చర్చ జరగకుండా అసెంబ్లీ నుంచి వైసీపీ నేతలు పారిపోయారంటూ ఎమ్మెల్యే గల్లా మాధవి వ్యాఖ్యలు చేశారు.

## గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు: మంత్రి నారాయణ

ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో అండర్ గ్రౌండ్ వాటర్, స్టామ్ వాటర్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేస్తామని తెలిపారు. ఈరోజు(శనివారం) అమరావతిలోని అనంతవరం, నెక్కల్లు గ్రామసభల్లో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. గ్రామసభల నిర్వహణపై దృష్టి.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రసంగించారు. మౌలిక సదుపాయాల కల్పనపై, గ్రామసభల నిర్వహణపై దృష్టిపెట్టామని చెప్పుకొచ్చారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలోని పనుల్లో ప్రస్తుతం 30 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాలు పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. 2027 జూన్ నాటికి రాజధానిలో 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల లేట్ అవుట్ రోడ్లు పూర్తి అవుతాయని వెల్లడించారు. 2028 డిసెంబర్ నాటికి ఐకానిక్ భవనాలు పూర్తి అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## గ్యాస్ కష్టాలను తీర్చండి - శ్రీను నాయక్.



**క్రైమ్ కౌంటర్ – చిలకలూరిపేట** –వంట గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పల్నాడు జిల్లా అధికారులు అధికారులు చెబుతున్నా వినియోగదారులకు మాత్రం బుకింగ్ కష్టాలు తప్పడం లేదని గ్యాస్ బుకింగ్ నంబర్లకు కాల్ చేస్తే ఫోన్ కలవడం లేదని దీంతో సిలిండర్ బుక్ చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ విషయమై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో అయన మాట్లాడుతూ జిల్లా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గ్యాస్ టోల్ ఫ్రీ నంబర్ల సమస్యను పరిష్కరించాలని వినియోగదారుల కష్టాలను తొలగించాలన్నారు. వంట గ్యాస్ కష్టాలు ఈ విధంగా ఉంటే మరోవైపు ఇజ్రాయిల్ యుద్ధం సాకుతో వ్యాపారులు నిత్యావసర సరుకుల ధరలు పెంచామని చెబుతున్నారు. సామాన్య ప్రజలను దోచుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారని విమర్శించారు.గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. గృహ అవసరాలకు,వసతి గృహాలకు,ఆసుపత్రి నిర్వాహకులకు సకాలంలో గ్యాస్ అందించకపోతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై జిల్లా అధికారులు చర్యలు చేపట్టకపోతే గ్యాస్ ఏజెన్సీల ముందు మహిళలతో ధర్నా చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## ప్రకటనలకే పరిమితమైన గ్యాస్. ప్రజలకు మాత్రం అందడం లేదు.



**క్రైమ్ కౌంటర్ – నరసరావుపేట** –ఎల్పీజీ గ్యాస్ ధరలు భారీగా పెరగడం ప్రజలకు భారంగా మారిందని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వైదన వెంకట్ అన్నారు. గ్యాస్ బుకింగ్ చేసినప్పటికీ సిలిండర్ సరఫరా ఆలస్యంగా జరుగుతుండటం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అలాగే గ్యాస్ బుకింగ్ ప్రక్రియ కూడా క్లిష్టంగా ఉండటంతో సాధారణ ప్రజలకు గ్యాస్ పొందడం కష్టంగా మారిందని వైదన వెంకట్ విమర్శించారు. ప్రకటనల్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నప్పటికీ, వాస్తవంగా ప్రజలకు సకాలంలో సిలిండర్లు అందడం లేదని ఆయన పేర్కొన్నారు.

అంతేకాదు కొన్ని గ్యాస్ ఏజెన్సీ డీలర్లు బ్లాక్ మార్కెట్‌లో ఒక సిలిండర్‌ను సుమారు ?3 వేల వరకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్యాస్ ధరలను తగ్గించడం, సరఫరాను సక్రమంగా నిర్వహించడం, బుకింగ్ ప్రక్రియను సులభతరం చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వైదన వెంకట్ కోరారు.

## నరసరావుపేట ఎమ్ పి. శ్రీ కృష్ణ దేవరాయలు ను కలిసిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు -




**క్రైమ్ కౌంటర్ – నరసరావుపేట** –నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలను నరసరావుపేట క్యాంపు కార్యాలయంలో శనివారం ఏపీయూడబ్ల్యూజే రథసారథి,రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు నాయకత్వంలో పల్నాడు జిల్లా యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహించే ఐజేయు మహాసభలకు ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలును ఆహ్వానించారు . అదేవిధంగా జర్నలిస్టుల సమస్యలను పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, ముఖ్యంగా రైల్వే పాసులు, జర్నలిస్టు రక్షణ చట్టాన్ని, పెన్షన్ సౌకర్యాన్ని, పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను, పార్లమెంట్లో జర్నలిస్టుల వాయిస్ గా వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లాఏపీయూడబ్ల్యూజే యూనియన్ కార్యదర్శి ఐన్యూస్ నాగరాజు, గౌరవ అధ్యక్షులు ఎన్. జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు అప్పారావు, శివ, కన్నల్, నర్సయ్య, కోటేశ్వరావు చారి, వసంత్, సత్య, సాజిద్ ఆంధ్రజ్యోతి శ్రీను, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ వద్ద శాశ్వత షెడ్డు నిర్మాణం

బొబ్బిలి పట్టణంలోని అన్న క్యాంటీన్ ఆవరణలో భోజనం చేసే ప్రజలు ఎండలో ఇబ్బందులు పడకుండా శాశ్వత షెడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే ఆర్. వి. ఎస్. కె. కె. రంగారావు (బేబీ నాయన) మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇటీవల క్యాంటీన్‌ను సందర్శించినప్పుడు ప్రజలు ఎండలో భోజనం చేస్తుండటం గమనించి ముందుగా షామియానాలు వేయించారు. శనివారం బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడుతో కలిసి మళ్లీ క్యాంటీన్‌ను పరిశీలించి త్వరలోనే శాశ్వత షెడ్డు నిర్మించాలని మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్, కమిషనర్ రామలక్ష్మి, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.



క్రైమ్ కౌంటర్ గుంటూరు

# సౌమిత్ చౌదరి ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి అందజేత







**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** చిన్న వయసులోనే పెద్ద మనసుతో సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సౌమిత్ చౌదరి అందరికీ ఆదర్శం అని ఈపిఓపిఆర్డి శరత్ బాబు అన్నారు. ఇటీవల జరిగిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా పెదకూరపాడు జెడ్పీ హైస్కూల్లో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, పౌచ్,ఎరైజర్లను శరత్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. జన చైతన్య సమితి స్వచ్ఛంద సేవా సంస్థ కి సహకారం అందించిన చౌదరి మనసు గొప్పదని ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పెదకూరపాడు జడ్పీ హైస్కూల్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు రమణ పేర్కొన్నారు .ఈ సందర్భంగా జన చైతన్య సమితి సేవలను పలువురు ఉపాధ్యాయులు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ జాన్ సైదా, శ్రీలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు జన చైతన్య సమితి సభ్యులు అనిల్ తదితరులు పాల్గొన్నారు .

# ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులుగా గెలిచిన శాంతకుమార్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** సత్తెనపల్లి పలు కోర్టుల్లో మిఠాయిలు పంచిన న్యాయవాదులు ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులుగా గుంటూరు కు చెందిన సీనియర్ న్యాయవాది జి.శాంతకుమార్ గెలుపొందారు..గత నెల 13న జరిగిన బార్ కౌన్సిల్ సభ్యుల ఎన్నికల్లో ఈయన పోటీ చేశారు. అనంతరం జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి, రెండవ ప్రాధాన్యత ఓట్లు ఈయనకు1377 రావటంతో,గెలుపొందారు.. ఇప్పటికే ఈ విధంగా ముగ్గురుని ప్రకటించగా గెలుపొందిన వారిలో శాంతి కుమార్ నాలుగో వ్యక్తి..

ఈ సందర్భంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో సీనియర్ న్యాయవాదులు పెండం బాబురావు, దాసరి జ్ఞానరాజ్ పాల్ ఆధ్వర్యంలో నాలుగు కోర్టుల పరిధిలో మిఠాయి పంపిణీ చేసి శాంత కుమార్ కు అభినందనలు తెలియజేశారు. వారి గెలుపుకు సహకరించిన ప్రతి న్యాయవాదికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, గుజ్జర్లపూడి సురేష్, కళ్ళం వీర భాస్కర్ రెడ్డి, దావులూరి కోటేశ్వరరావు, సూరె వీరయ్య, తదితరులు ఉన్నారు.

# కృష్ణాజిల్లాలో పేర్ని నాని హంగామా.. ఏం చేశారంటే..



**కృష్ణాజిల్లా, మచిలీపట్నం, మార్చి 14** మచిలీపట్నంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. జనసేన పార్టీ జెండా దిమ్మ నిర్మాణంపై మొదలైన వివాదం చివరకు గూడూరు పోలీస్ స్టేషన్ వరకు చేరింది. ఈ ఘటనలో వైసీపీ నేత బొర్రా విఠల్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంతో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు పోలీస్ స్టేషన్ వద్ద పేర్ని నాని చేసిన హంగామా స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. జనసేన జెండా దిమ్మ వివాదంతో ఉద్రిక్తత.. గత రెండు రోజులుగా మచిలీపట్నంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రామానాయుడుపేట సెంటర్‌లో జనసేన పార్టీ నాయకులు ఆ పార్టీ జెండా దిమ్మ నిర్మించేందుకు ప్రయత్నించారు. అయితే ఈ నిర్మాణాన్ని వైసీపీకి చెందిన స్థానిక నేత బొర్రా విఠల్ అడ్డుకున్నట్లు సమాచారం. దీనితో అక్కడ రెండు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితి అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు జోక్యం చేసుకున్నారు.

బొర్రా విఠల్ అరెస్ట్.. రామానాయుడుపేట సెంటర్‌లో జరిగిన వివాదం నేపథ్యంలో పోలీసులు వైసీపీ నేత బొర్రా విఠల్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను గూడూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పేర్ని నాని వెంటనే తన అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.

గూడూరు పోలీస్ స్టేషన్ వద్ద పేర్ని నాని హంగామా..

పోలీస్ స్టేషన్‌కు తన అనుచరులతో వెళ్లిన పేర్ని నాని అక్కడ కాసేపు హంగామా చేశారు. బొర్రా విఠల్‌ను ఎందుకు అరెస్ట్ చేశారంటూ పోలీసులను ప్రశ్నించారు. అయితే పోలీసులు స్టేషన్ బెయిల్ మంజూరు చేసి బొర్రా విఠల్‌ను విడుదల చేశారు. అయినప్పటికీ అక్కడ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగాయి. పోలీసులకు పేర్ని నాని తీవ్రంగా హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. రాజకీయంగా ఒక పార్టీకి మద్దతుగా పోలీసులు వ్యవహరించరని ఆయన ఆరోపించారు.

రామానాయుడుపేట సెంటర్‌కు వెళ్లిన పేర్ని నాని..

పోలీస్ స్టేషన్ నుంచి బయలుదేరిన తర్వాత పేర్ని నాని నేరుగా మచిలీపట్నంలోని రామానాయుడుపేట సెంటర్‌కు వెళ్లారు. అప్పటికే పోలీసులు ఆప్రాంతంలో భారీగా మోహరించారు. అక్కడున్న పోలీసులపై కూడా పేర్ని నాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జనసేన పార్టీ కార్యకలాపాలను పోలీసులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ఒక పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్ని నాని హెచ్చరించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పోలీస్ అధికారులతో కూడా ఆయన గట్టిగా మాట్లాడినట్లు తెలుస్తోంది. పేర్ని నాని హెచ్చరికలతో అక్కడ ఉన్న ఆర్‌పేట, చిలకలపూడి సీఐలు మౌనంగా ఉండిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు.

మచిలీపట్నంలో పరిస్థితి ఉద్రిక్తం.. ఈ ఘటనతో మచిలీపట్నంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరిగాయి. రెండు పార్టీల కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోడంతో మరింత హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా ఆ ప్రాంతంలో అదనపు బలగాలను మోహరించారు.

# బుకింగ్ మేరకు గ్యాస్ సిలిండర్లను అందజేయాలి! ఎన్ ఫోర్స్ మెంట్ డిటి విజయభాస్కర్




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**కలెక్టర్, పౌరసరఫరాలు జిల్లా సివిల్ సప్లయ్స్ అధికారి, ప్రకాశం జిల్లా ఆదేశాల మేరకు కందుకూరు మండలంలోని వరసిద్ధి వినాయక ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ , సుచిత భారత్ గ్యాస్, ఏజెన్సీ లను ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్, విజయభాస్కర్ తనిఖీ చేశారు .ఏజెన్సీ గోడౌన్ లో నిల్వ ఉన్న గృహ , వాణిజ్య సంబంధ గ్యాస్ సిలిండర్లనుపరిశీలించారు, బుకింగ్ వివరములను తనిఖీ చేసి, గ్యాస్ సిలిండర్ లను బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా ప్రజలకు అందుబాటులో ఉంచాలని చెప్పారు .బుక్కింగ్ ప్రకారం మాత్రమే సిలిండర్ సరఫరా చేయలని తెలియ జేశారు .అక్రమాలకు పాల్పడిన, అధిక ధరలకు విక్రయించిన 1955 నాటి నిత్యవసర సరుకులనుచట్టం ప్రకారం కఠిన చర్యలు తీసు కొంటామని పేర్కొన్నారు, ప్రతి రోజు స్టాక్ వివరములను పరిస్థితులు పరిశీలిస్తామని అన్నారు. సంబంధిత గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యంలకు సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలతో మాగులూరి భానుప్రకాష్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** చౌటపాపాయ పాలెం గ్రామం (రాజుపాలెం మండలం): సోమవారం నుండి మొదలవబోతున్న పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత. గ్రామీణ పేద విద్యార్థులను ప్రోత్సహిస్తూ పలు మండలాల పాఠశాలల్లో వారికి స్ఫూర్తినందిస్తూ, మోటివేషన్ తరగతులు నిర్వహిస్తూ సహకారం అందిస్తున్న మాగులూరి ఫౌండేషన్, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ఇబ్బందులను సైతం ఎదుర్కుంటూ కష్టపడి 10 వ తరగతి చదివి రేపటి నుండి పరీక్షలు రాబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మంచి ఉత్తీర్ణతతో సఫలీకృతమవ్వాలని, రాబోయే కాలంలో ఉన్నత చదువులతో ఎదిగి, సాటి వారికి సాయం అందిస్తూ సామాజిక భాధ్యతను పాటించే దేశ పౌరులుగా నిలవాలి. రేపటి తరం విద్యావంతుల చేతుల్లో దేశం అభ్యుదయ పధాన నిలవాలి..

## కోమటి జయరామంకి శుభాకాంక్షలు తెలిపిన కొమ్మాలపాటి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** విజయవాడ, పోరంకి మురళి రిసార్ట్స్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన ప్రవాసాంధ్రులు జయరాం కోమటి ఆత్మీయ అభినందన సభలో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మాజీ పెదకూరపాడు శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ .

## ఒకరిపై ఒకరు పిడిగుద్దులు గుద్దుకున్న వైసీపీ నేతలు.. కారణమిదే

**అమరావతి, మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 14: శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. పార్టీ నాయకులు బహిరంగంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. మడకశిర వైసీపీలో నెలకొన్న అంతర్గత విభేదాలే ఈ ఘర్షణకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. మేళవాయి ఎంపీటీసీ నాగరత్నమ్మ భర్త రామచంద్రప్ప, హరేసముద్రానికి చెందిన లక్ష్మీనారాయణ మధ్య ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఇటీవల వైసీపీ ఇన్‌ఛార్జ్ ఈరలక్కప్పపై అధిష్టానానికి రామచంద్రప్ప ఫిర్యాదు చేశారు. ఈరలక్కప్పపై ఫిర్యాదు చేస్తారా అంటూ రామచంద్రప్పపై దాడికి పాల్పడి పిడిగుద్దులు గుద్దారు లక్ష్మీనారాయణ. బహిరంగంగా వైసీపీ నేతలు కొట్టుకోవడంపై పార్టీలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. అంతర్గత విభేదాలు, పార్టీ నేతలు బహిరంగంగా కొట్టుకోవడంపై అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి.



## వైద్య శిబిరంలో పాల్గొన్న జూనియర్ కోడెల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** నరసరావుపేటలో మా హాస్పిటల్ నందు డాక్టర్ కోడెల శివప్రసాదరావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు మరియు శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం జూనియర్ కోడెల అన్నారు .

# భరోసా.. భయం

ఎల్పీజీ సిలిండర్ల కోసం బారులు
డిమాండ్‌ను 'క్యాష్' చేసుకుంటున్న ఏజెన్సీలు
స్టాక్ ఉన్నా దాచిపెట్టి కృత్రిమ కొరత
బ్లాక్ మార్కెట్‌కు సిలిండర్ల తరలింపు
తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్ హెచ్చరిక



**అమరావతి, మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు కొరత లేదని అధికారులు భరోసా ఇస్తున్నారు. మరోవైపు దొరకవేమో అన్న భయంతో ఎల్పీజీ వినియోగదారులందరూ ఆన్‌లైన్‌లో ఒకేసారి బుక్ చేస్తున్నారు. దీంతో సర్వర్లు క్రాష్ అయిపోతున్నాయని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఈ పరిస్థితులను సాకుగా చూపిస్తూ కొందరు గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు సిలిండర్ల డెలివరీని కావాలనే ఆలస్యం చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. మరికొన్ని ఏజెన్సీల్లో సిలిండర్ల స్టాక్ ఉన్నప్పటికీ దాచిపెడుతున్నారని, లాభాపేక్షతో కృత్రిమ కొరతను సృష్టించి గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తున్నారనే ఫిర్యాదులూ ఉన్నాయి. దీంతో తాము నానా కష్టాలు పడాల్సి వస్తోందని గృహ వినియోగదారులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ వెంటనే స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, గృహావసరాలకు కొరత లేదని, తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

రోజువారీగా పర్యవేక్షణ: గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ఎల్పీజీ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ డైరెక్టర్ శ్రీవాస్ నూపుర్ అజయ్‌కుమార్ హెచ్చరించారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఏర్పడిన తాజా పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎల్పీజీని 'ఎస్మా' చట్టం పరిధిలోకి తీసుకొచ్చిందని తెలిపారు. శుక్రవారం ఆమె 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. 'రాష్ట్రంలో గృహావసరాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదు. తగినన్ని నిల్వలు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారులు ఆందోళన చెందాల్సిన పనిలేదు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు.. ఇలా ప్రాధాన్య రంగాలకు కూడా గ్యాస్ సరఫరా సజావుగానే కొనసాగుతోంది. హోటళ్లు, రెస్టారెంట్లు తదితర వ్యాపార అవసరాలకు గ్యాస్ సరఫరాను నియంత్రించమని కేంద్రం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. స్టాక్ పాయింట్లు, గ్యాస్ ఏజెన్సీల వద్ద ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతి గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఎన్ని డొమెస్టిక్, కమర్షియల్ సిలిండర్లు డెలివరీ అవుతున్నాయి? అవి ఎక్కడకు వెళ్తున్నాయనేది కూడా రోజువారీ మానిటరింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేశాం. ఫిర్యాదులు చేసేందుకు వీలుగా అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశాం' అని నూపుర్ భరోసా ఇచ్చారు.

చర్యలు తీసుకుంటాం: పయ్యావుల

ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ (ఆశా), సాధారణ హోటళ్ల అసోసియేషన్ల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు శుక్రవారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. తమ ఇబ్బందులను వారు మొరపెట్టుకున్నారు. 60 శాతమైనా కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్లను సరఫరా చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. హోటల్ నిర్వాహకుల సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. గ్యాస్ సమస్యను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించారు. ఉన్నతాధికారులు, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటానని పయ్యావుల హామీ ఇచ్చినట్లు హోటళ్ల జేఏసీ ప్రతినిధులు తెలిపారు.

## తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో విషాదం ,,,, రెండు రోజుల పసికందు అనుకోని రీతిలో మృతి

**మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో రెండు రోజుల పసికందు మరణం ఆందోళనకు దారితీసింది. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ చనిపోయాడంటూ శిశువు తల్లిదండ్రులు, బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. తమ బిడ్డ పుట్టినప్పుడు రెండున్నర కేజీల బరువుతో ఆరోగ్యంగా ఉన్నాడని.. అయితే బిడ్డ పుట్టాడనే ఆనందం రెండు రోజుల్లోనే ఆవిరైందని చిన్నారి తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. వైద్య సిబ్బంది ఇచ్చిన వ్యాక్సిన్ వికటించడం వల్లనే తమ బిడ్డ చనిపోయాడని ఆరోపించారు. ఆస్పత్రి సిబ్బంది రోగులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ఏదైనా అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధిత కుటుంబం ఆరోపించింది. చనిపోయిన బిడ్డను తల్లికి చూపించేందుకు తీసుకెళ్తుంటే.. ఆధార్ కార్డు అడిగారని, ఇంత కఠినంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు.

ఆస్పత్రి యాజమాన్యం స్పందన..

మరోవైపు ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం వలనే పసికందు మరణించాడనే ఆరోపణలను ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రమీలాదేవి ఖండించారు. తల్లి పాలు తాగిన వెంటనే శిశువును పడుకోబెట్టారని, దీంతో తాగిన పాలు ఊపిరితిత్తుల్లోకి వెళ్లి ఇన్ఫెక్షన్ అయ్యిందని ఆమె తెలిపారు. అలాగే రోగులు, బంధువులతో ఆస్పత్రి సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలను ఆమె ఖండించారు. అయితే రోగుల బంధువులతో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న వీడియోను మీడియా ప్రతినిధులు చూపించగా.. ఆసుపత్రి సూపరింటెండెంట్ సమాధానం దాటవేశారు.



మరోవైపు.. నవ మాసాలు మోసి, కన్న బిడ్డ.. రోజుల వ్యవధిలో తమను వదిలేసి వెళ్లిపోవటం ఆ తల్లిదండ్రులకు తీవ్ర దు:ఖాన్ని మిగిల్చింది. పండంటి మగబిడ్డ జన్మిస్తే ఎన్నో ఆశలు పెంచుకున్నామని.. కానీ ఈలోపే ఇలా అవుతుందని అనుకోలేదంటూ పసికందు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఏ తల్లిదండ్రులకూ ఇలాంటి పరిస్థితి రాకూడదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ బిడ్డ చనిపోవటానికి వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు పసిపిల్లలకు పాలు పట్టిన వెంటనే పడుకోబెట్టకూడదని.. కాసేపు భుజం మీద వేసుకుని జో కొట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. దీంతో పాలు వారి కడుపులోకి జేరతాయని.. పొలమారటం వంటి ఇబ్బందులు ఉండవంటున్నారు.

## అలా అయితేనే సిలిండర్.... ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ గ్యాస్ కొరత కలవరపెడుతున్న వేళ.. ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎల్పీజీ గ్యాస్ బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై మంత్రులు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. గ్యాస్ సరఫరా విషయాన్ని కేంద్రం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందన్నారు. అలాగే ప్రత్యామ్నాయ మార్గాలపైనా ఏపీ ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడించారు. గృహ వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న పయ్యావుల కేశవ్.. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం గ్యాస్ సరఫరా చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు గ్యాస్ సరఫరాను పర్యవేక్షిస్తున్నామన్నారు. ప్రాధాన్యం ప్రకారం తొలుత గృహ వినియోగదారులు, తర్వాత ఆస్పత్రులు, అనంతరం హాస్టళ్లలకు గ్యాస్ సరఫరా చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. గ్యాస్ కొరత ఆందోళనతో ఎక్కువమంది సిలిండర్లు బుకింగ్ చేస్తున్నారని.. అలా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మరోవైపు ఎల్పీజీ గ్యాస్ పక్కదారి పట్టకుండా గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఆన్‌లైన్ విధానంలోనే ఉండాలని గ్యాస్ కంపెనీల ప్రతినిధులకు స్పష్టం చేసినట్లు మంత్రి పయ్యావుల తెలిపారు. గ్యాస్ బుకింగ్ అయిన తర్వాత ఓటీపీ ఉంటేనే సిలిండర్లు ఇస్తారని స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా ఉండేందుకు ఓటీపీ ద్వారానే డెలివరీ ఉంటుందన్నారు. ఎవరైనా గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మరోవైపు రాష్ట్రంలో గ్యాస్ సరఫరా అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు పలువురు మంత్రులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వపరంగా ఏం చేయాలో అంతా చేయాలని చంద్రబాబు సూచించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గ్యాస్ సరఫరాపై ఆధారపడిన హోటల్స్, ఇతర రంగాల వారితో మాట్లాడి వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని సీఎం చంద్రబాబు మంత్రులకు సూచించారు.

## ఏలూరు జిల్లాలో వింత దొంగతనం,,,రాత్రిపూట ఇంట్లోకి దూరి గ్యాస్ సిలిండర్ చోరీ

**మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దొంగలు కూడా ట్రెండు మారుస్తున్నారు.. నిన్నామొన్నటి దాకా బంగారం. వెండిపై కన్నేసిన దొంగలు.. ఇప్పుడు గ్యాస్ బండపై కన్నేస్తున్నారు. గ్యాస్ సిలిండర్లు దొంగిలిస్తున్నారు. మన పొరుగున ఉన్న కర్ణాటక, తమిళనాడులో ఇప్పటికే ఇలాంటి చోరీలు జరగ్గా.. తాజాగా ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలోనే గ్యాస్ సిలిండర్ చోరీ జరిగింది. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలో ఓ ఇంటి ఆవరణలోకి రాత్రి సమయంలో ప్రవేశించిన దొంగలు.. కాంపౌండ్‌లో పెట్టిన గ్యాస్ సిలిండర్ ఎత్తుకెళ్లిపోయారు. ఇంట్లోని వ్యక్తులు ఇంటికి తాళం వేసి పనిమీద బయటకు వెళ్లారు. అయితే ఇంటి కాంపౌండ్ లోపల గ్యాస్ సిలిండర్ అలాగే ఉండిపోయింది. ఈ విషయాన్ని గుర్తించిన దొంగలు.. గ్యాస్ సిలిండర్ చోరీ చేశారు. గ్యాస్ సిలిండర్లకు ప్రస్తుతం ఎంత డిమాండ్ ఉందో తెలిసిన సంగతే. ప్రభుత్వాలు ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని చెప్తున్నప్పటికీ..గ్యాస్ సిలిండర్ బుకింగ్ జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ చేస్తే లైన్ కలవకపోవటం, కలిసినా గ్యాస్ బుక్ కాకపోవటం, ఓటీపీ రాకపోవటం వంటి సమస్యలతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంకొంతమంది గ్యాస్ ఏజెన్సీల ముందు క్యూ కడుతున్నారు. మరికొందరు మీసేవా కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. అయితే వినియోగదారులు ఆందోళనకు గురికావద్దని అధికారులు కోరుతున్నారు. గ్యాస్ సిలిండర్లు దొరకవనే ఆందోళనతో ఎక్కువ మంది వినియోగదారులు ఒకేసారి బుకింగ్ చేస్తూ ఉండటంతో సర్వర్ బిజీగా ఉంటోందన్నారు. ఫలితంగానే బుకింగ్‌కు సంబంధించిన సందేశాలు రావడం లేదని చెప్తున్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ జరిగి 25 రోజులు పూర్తైతే.. ఏజెన్సీల వద్దకు వెళ్లే ఆన్‌లైన్ ద్వారా




గ్యాస్ బుకింగ్ చేసుకోవచ్చని సూచిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం కూడా గృహవసరాలకు సరిపడా ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని.. పానిక్ బుకింగ్ చేయవద్దని కోరుతోంది. ఈ క్రమంలోనే కొంతమంది అక్రమార్కులు గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వచేస్తూ బ్లాక్ మార్కెట్‌కు తరలించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు ఇలా గ్యాస్ సిలిండర్ల దొంగతనాలు కూడా మొదలవ్వడం ఆందోళనకరంగా మారింది. మరోవైపు వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా కొన్ని చోట్ల ఇప్పటికే హోటల్స్ మూసివేస్తున్నారు. మరికొన్ని చోట్ల టిఫిన్ రేట్లు పెంచారు. ఇంకొందరు కట్టెలపొయ్యి వంటి ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచిస్తున్నారు. మొత్తంగా ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం సగటు మధ్యతరగతి జీవిపై ప్రభావం చూపుతోంది.

## ఏఐ యుగంలోనూ మానవ మేధస్సుకే అగ్రతాంబూలం

**మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కృత్రిమ మేధస్సు (ఏఐ) ఎంతో వేగంతో అభివృద్ధి చెందుతున్నా.. విద్యార్థులు తమ సొంత మేధస్సు, విమర్శనాత్మక ఆలోచనా దృక్పథంపై విశ్వాసం కోల్పోకూడదని గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ సూచించారు. ఇప్పటికీ మానవ మేధస్సుకే అగ్రతాంబూలమన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం కడపలో శుక్రవారం జరిగింది. చాన్స్‌లర్ హోదాలో ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ భారతీయ జ్ఞాన వ్యవస్థలు కేవలం అక్షరాలే కావని, అవి జీవిత సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తినిచ్చే అస్త్రాలన్నారు. డిగ్రీ అనేది కేవలం ఒక అర్హత పత్రం మాత్రమే కాదు, అది వ్యక్తిత్వం, సామర్థ్యం, నైతిక విలువలకు ప్రతిబింబమని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఫెయిల్యూర్స్ ఉంటాయని వీటిని అధిగమించేందుకు పట్టుదలే సోపానంగా ఉండాలన్నారు.. దీనికి క్రికెటర్ సంజీవ్ శాంసన్ ఉదాహరణ అన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలాం మాటలు స్మరిస్తూ స్వప్నం అంటే నిద్రలో వచ్చేది కాదు.. మిమ్మల్ని నిద్రపోనివ్వకుండా చేసే సంకల్పమని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. విద్యార్థులు మరింత నైపుణ్యం, సృజనాత్మకతతో పోటీ ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కొనేలా తమను తాము తీర్చిదిద్దుకోవాలన్నారు. భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాలను పెంచుకునేందుకు ఆధునిక సాంకేతికతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కృతిమ మేధస్సు అభివృద్ధి జీవితంలోని అనేక రంగాల్లో మార్పు తెస్తుందని గవర్నర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పేస్ రంగంలో విశేష కృషి చేసిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కోట హరినారాయణకు గవర్నర్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. వైవీయూ నాలుగేళ్లకు (11, 12, 13, 14) కలిపి నిర్వహించిన ఈ స్నాతకోత్సవంలో 176 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 70 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లు అందించారు. అలాగే 1194 మందికి పీజీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైవీయూ వీసీ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తి, కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పాల్గొన్నారు.

క్రైం కౌంటర్ ప్రకాశం

ఆదివారం 15 మార్చి 2026

# ఒంటిపూట బడులు.. ఉ.7.45 గంటలకే స్కూల్



**క్రైమ్ కౌంటర్ న్యూస్....** ఎండలు పెరుగుతున్న దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం మార్చి 16 నుంచి అన్ని పాఠశాలల్లో ఒంటిపూట బడులు నిర్వహించనున్నారు. విద్యార్థులకు ఉదయం 7:45 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నీ ఈ నిబంధనలు పాటించాలని విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు జీవో జారీ చేశారు. ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం రాగిజావ, మధ్యాహ్న భోజనం యథావిధిగా అందుతుందని పేర్కొన్నారు.....

# పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనలు అమలు

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన ఎస్పీ



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** మార్కాపురం జిల్లా , పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జరిగే పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు చెప్పారు. కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు మరియు విధుల్లో ఉన్న సిబ్బంది తప్ప ఇతరులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని తెలిపారు. మాస్ కాపీయింగ్ లేదా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచిస్తూ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు.....

# కారు ఆటో ఢీ ఇద్దరు మృతి



**గుడ్లూరు క్రైం కౌంటర్ ప్రతినిధి**,మండలం లోని వీరేపల్లి వద్ద జాతీయ రహదారి పై కారు, ఆటో ఢీ కొన్నాయి.ఆటోలో ప్రయాణిస్తున్న వీరేపల్లికి చెందిన యాకసిరి రాములు (50), యాకసిరి వెంకయ్య (55) అన్నదమ్ములు మృతి చెందారు.కారు ఢీకొనడంతో ఆటో కల్వర్టులో బోల్తా కొట్టింది. తెట్టు ఫారెస్ట్ ప్రాంతంలో కూలీ పనులకు ఆటోలో వెళుతున్న వీరేపల్లి ఎస్టీ కాలనీ వాసులు. గాయపడిన వారిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

# కమల జ్యుయలర్స్ నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా







**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** మార్కాపురం పట్టణంలోని వి.ఎన్.ఆర్ గ్రాండ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కమల జ్యుయలర్స్ నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ,ధర్మపత్నీ దుర్గాకుమారి , మరియు తదితరులు పాల్గొన్నారు...

# నేమిలి గుండ్ల రంగనాయకుని దర్శించుకున్ నాయకులు..



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...**గిద్దలూరు అసెంబ్లీ రాచెర్ల మండలం లో వెలసిన  అతిపురాతానమైన శ్రీ నేమిలి గుండ్ల రంగనాయక స్వామి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్బంగా గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ స్వామి వారి దర్శనం ఎంతో పుణ్యం అని, పర్యాటాక శాఖ ఈ ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా శాసన సభ్యులు శ్రీ ముత్తు ముళ్ల అశోక్ రెడ్డి, ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాలు యువ్వాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో జెనసేన అసెంబ్లీ ఇంచార్జి బెల్లంకొండ సాయి బాబా, బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, బీజేపీ గిద్దలూరు అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, వేమూరి శ్రీనివాసులు, శేషాద్రి పాల్గొనడం జరిగింది....

# ప్రత్యేక విమానంలో విశాఖకు పవన్.. నేతల స్వాగతం

**విశాఖపట్నం, మార్చి 14:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్ తదితరులు పవన్‌ను కలిసి స్వాగతం పలికారు. మరికాసేపట్లో హెలికాప్టర్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరుకు బయలుదేరనున్నారు పవన్. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పర్యటన జరగనుంది. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో గిరిజనుల మధ్య ఈ వేడుకలు నిర్వహించనున్నారు. పాడేరులో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద 'అడవితల్లి బాట' పేరిట నిర్మించిన రహదారులను డిప్యూటీ సీఎం పరిశీలించనున్నారు. ఆపై నిర్మాణం పూర్తైన రహదారులను పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. అనంతరం గిరిజనులతో 'మాటా–మంతి' కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను తెలుసుకుని చర్చించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.



# మాలకొండ స్వామి ఆదాయం రూ7,50,916

**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి**, మండలంలోని మాలకొండలో కొలువుతీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి భక్తుల నుంచి కానుకలు వచ్చాయని డిసీ చంద్రశేఖర్ తెలిపారు. రూ 7,50,916 లు ఆ స్వామి వారికి ఆదాయం వచ్చిందని చెప్పారు.

# నిబంధలను పాటించాలి! రూరల్ ఎస్ఐ బాలకృష్ణ



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్**,ప్రకాశం జిల్లా ఎస్పీ గఆదేశాల మేరకు  డిఎస్పీ సూచనలతో సిఐ  ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండముడుసు పాలెం హైవే వద్ద వివిధ వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పాటించవలసినదిగా లేనిచో వాటి వల్ల కలుగు ప్రమాదాలును రూరల్ ఎస్సై బాలకృష్ణగురించి వివరించారు. వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులు సవ్యంగా ఉండేటట్లు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తామని  చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు.

# పిల్లల విక్రయాలపై సమగ్ర దర్యాప్తు: డీఎస్పీ శ్రావణ్ కుమార్



**ఏలూరు జిల్లా, కైకలూరు, మార్చి 14** పిల్లల విక్రయాలపై సమగ్ర విచారణ చేస్తున్నామని ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్పే ర్కొన్నారు. తమకు లభించిన ఆధారాల సహాయంతో ఈ కేసును పూర్తిగా దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. పిల్లల విక్రయాలపై వస్తున్న ప్రచారం నేపథ్యంలో డీఎస్పీ ఈరోజు(శనివారం) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల కైకలూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఐదుగురు పిల్లలను సంతానం లేని కొందరు దంపతులు దత్తత తీసుకున్నట్లు గుర్తించామని అన్నారు.

బాలల సంరక్షణ శాఖ అధికారుల ఫిర్యాదు..

ఇందులో ముగ్గురు పిల్లలు వారి బంధువులే కాగా మిగతా ఇద్దరు పిల్లల తల్లిదండ్రులు ఎవరనేది ఇంకా స్పష్టత రాలేదని డీఎస్పీ శ్రావణ్ కుమార్ చెప్పుకొచ్చారు. ఈ విషయంపై జిల్లా బాలల సంరక్షణ శాఖ అధికారుల ఆధ్వర్యంలో సమగ్ర దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా పిల్లలను పెంచుకోవడానికి దంపతులు తీసుకోవడంపై తమకు బాలల సంరక్షణ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారని అన్నారు. అధికారుల ఫిర్యాదుతో కైకలూరు రూరల్ సీఐ రవికుమార్ కేసు నమోదు చేశారని వెల్లడించారు.

అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు..

పోలీసుల అదుపులో పలువురు అనుమానితులు ఉన్నారని డీఎస్పీ శ్రావణ్ కుమార్ తెలిపారు. శిశువులను ఎవరి ద్వారా కొనుగోలు చేశారు, ఏమైనా ఆర్థికపరమైన లావాదేవీలు జరిగాయనే అంశాలపై సమగ్ర విచారణ జరుపుతున్నామని వెల్లడించారు. సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ ద్వారానే గ్యాస్ బుక్ చేసుకోండి

**మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):**  ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, వినియోగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని, దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. గ్యాస్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు విధించినట్టు తెలిపారు. డబుల్ సిలిండర్ ఉన్న వారికి 32 రోజుల చొప్పున రీఫిల్ బుకింగ్‌పై పరిమితి విధించినట్లు మంత్రి వివరించారు.

# ఉద్దానం మరో అడుగు!

## కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సక్సెస్
## పలాస కిడ్నీ పరిశోధన కేంద్రంలో
## 5 గంటలపాటు శ్రమించిన వైద్యబృందం
## దాత-బాధితురాలు ఇద్దరూ క్షేమం
## కుమార్తెకు తన కిడ్నీ ఇచ్చిన తండ్రి



**మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కిడ్నీ వ్యాధుల చికిత్సలో ఉద్దానం మరో అడుగు వేసింది. పలాస కిడ్నీ పరిశోధన కేంద్రంలో తొలిసారిగా నిర్వహించిన మూత్రపిండాల మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతమైంది. శుక్రవారం 5 గంటల పాటు వైద్య బృందం శ్రమించి ఈ ఆపరేషన్ నిర్వహించింది. దాత- బాధితురాలు ఇద్దరూ సురక్షితంగా ఉన్నారని ప్రకటించింది. మరికొన్ని ఆపరేషన్లు ఇక్కడ చేయడానికి ఇది మొదటి అడుగని వైద్య బృందానికి నేతృత్వం వహించిన ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజ్ తెలిపారు. వైద్య బృందానికి ఉద్దానం ప్రజల తరఫున ఎమ్మెల్యే గౌతు శిరీష ధన్యవాదాలు తెలిపారు. చికిత్స అనంతరం బాధితురాలు హేమశ్రీ(27) ఆరోగ్య పరిస్థితిని గురించి ఆరా తీశారు. సోంపేటకు చెందిన హేమశ్రీకి రెండు కిడ్నీలూ పాడయ్యాయి. ఆమెకు మూడు నెలలుగా డయాలసిస్ చేస్తున్నారు. తండ్రి మోహనరావు ఆమెకు తన కిడ్నీ ఒకటి దానం ఇవ్వడానికి ముందు కొచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆమెకు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆమెకు అమర్చిన కిడ్నీ పనితీరు సంతృప్తికరంగా ఉందని వైద్యులు తెలిపారు.

వైద్య బృందం ఇదే...


ఉమామహేశ్వరరావు (కిమ్స్ వైద్యాలయం), పూర్ణచంద్రరావు, వివేక్‌నందా, జోగినాయుడు, రవిరాజ్, నెఫ్రాలజిస్ట్ (విశాఖపట్నం), జె.కిషోర్ (సూపరింటెండెంట్, కిడ్నీ ఆస్పత్రి, పలాస)

పలాసలో ఇదే ప్రథమం..

"మూత్రపిండాల ఆపరేషన్లు విశాఖపట్నం, కర్నూలు, గుంటూరు ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ఇప్పటి వరకూ జరిగాయి. ఎటువంటి బోధనా ఆసుపత్రులు లేని పలాసలో జరగడం దేశంలోనే ఇది ప్రథమం. కిమ్స్, జెమ్స్ వైద్య నిపుణులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించారు."

# అట్టహాసంగా నారా లోకేశ్ - బ్రాహ్మణిల తనయుడు దేవాన్ష్ ధోతీ వేడుక





**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** నారా, నందమూరి కుటుంబాల్లో ఇవాళ సందడి వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనవడు, నారా లోకేశ్ – బ్రాహ్మణిల తనయుడు దేవాన్ష్ నూతన వస్త్ర బహుకరణ (ధోతీ వేడుక) శనివారం అత్యంత సంప్రదాయబద్ధంగా జరిగింది. హైదరాబాద్‌లోని నివాసంలో కేవలం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య ఈ వేడుకను శాస్త్రీయంగా నిర్వహించారు.తాతల మురిపెం.. అమ్మానాన్నల ప్రేమ ఈ వేడుకలో దేవాన్ష్‌ను చూసి తాతలు నారా చంద్రబాబు నాయుడు, నందమూరి బాలకృష్ణ మురిసిపోయారు. శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో దేవాన్ష్‌కు నూతన వస్త్రాలను బహుకరించి, ఆశీర్వదించారు. అమ్మమ్మ వసుంధర, నాన్నమ్మ భువనేశ్వరిల ఆశీస్సులు, మేనమామల ఆత్మీయత మధ్య ఈ వేడుక ఉత్సాహంగా సాగింది.

సాధారణంగా.. శాస్త్రీయంగా..

ఆడంబరాలకు పోకుండా, కేవలం కుటుంబ సభ్యుల సమక్షంలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. దేవాన్ష్ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందమయ జీవితం సాగించాలని ఆకాంక్షిస్తూ పెద్దలందరూ నిండు మనసుతో ఆశీర్వదించారు.

సోషల్ మీడియాలో వైరల్

నారా వారసుడి ధోతీ వేడుకకు సంబంధించిన వార్త తెలియగానే సోషల్ మీడియా వేదికగా అభిమానులు, రాజకీయ ప్రముఖులు దేవాన్ష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సంప్రదాయ దుస్తుల్లో దేవాన్ష్ ఎంతో హుందాగా ఉన్నాడంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం

**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** జనసేన పార్టీ అధికారం లోకి రావడానికి 11 సంవత్సరాల సమయం పట్టినప్పటికీ ఆ పార్టీ కేవలం జనంలో నుంచి మాత్రమే పుట్టిందే తప్ప కార్పొరేట్ సంస్థల అధిపతుల ద్వారానో, రాజకీయ నేతల కుటుంబ సభ్యుల అత్యుత్సాహంతో పుట్టింది ఏమాత్రం కాదని, ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, ఓనుడా చైర్మన్ షేక్ రియాజ్ అన్నారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పలు ప్రాంతాల్లో జరిగిన జనసేన పార్టీ పండుగ కార్యక్రమాలలో స్థానిక నేతలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగానే శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఒంగోలు నగరం లోని సౌత్ బైపాస్ పక్కన ఉన్న జనసేన పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను జనసేన నాయకులు, రవిప్రియా మాల్ అధినేత కంది.రవి శంకర్, ఒంగోలు ఏ.ఏం.సి.వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాదులతో కలిసి, జనసేన పార్టీ స్థానిక నేతలు, కార్యకర్తలు,వీర మహిళల హర్ష ద్వానాల మధ్య ఆయన ఎగుర వేశారు. అనంతరం పార్టీ ఆఫీసు వద్ద నుంచి మోటారు సైకిళ్లు, కార్లతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించగా, రియాజ్, కంది రవి శంకర్ తదితరులు ర్యాలీకి ముందు భాగాన ఉన్నారు. ఈ ర్యాలీ నార్త్ బైపాస్ రోడ్ సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్, అద్దంకి బస్టాండ్, పాత మార్కెట్, కొత్తపట్నం బస్టాండ్, పి.ఆర్.అతిథి గృహం మీదుగా రామ్ నగర్ లోని నాటు బాబూరావు పార్కు వద్ద స్థానిక జనసేన పార్టీ నేతలు ఏర్పాటు చేసిన జెండాను రియాజ్ ఆవిష్కరించి, పార్టీ నాయకులతో మాట్లాడారు.అనంతరం ర్యాలీని అక్కడ నుంచి జయరాం థియేటర్ సెంటర్ వద్దకు వైభవంగా చేపట్టారు. జయరాం థియేటర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండాను జే.ఎస్పీ అధ్యక్షుడు రియాజ్, ఒంగోలుకు చెందిన జనసేన పార్టీ నేతలు కంది రవి శంకర్, చిట్టెం ప్రసాద్ లతో కలిసి ఆవిష్కరించారు. ఆ సమయంలో వేలాది రూపాయలు ఖర్చు చేసి తీసుకొని వచ్చిన తారా జువ్వలు, ఇతర మందుగుండు సామాగ్రి శబ్దాలు కార్యకర్తలను ఆనందింప జేశాయి. ఆప్రాంతంలో స్థానికజనసేన నేతలు, కార్యకర్తలు,వీర మహిళలు ఏర్పాటు

చేసిన బహిరంగ సభలో పలువురు జనసేన నాయకులు మాట్లాడారు. ఈ సభకు ఏ. ఎం.సి వైస్ చైర్మన్ చిట్టెం దుర్గా ప్రసాద్ అధ్యక్షత వహించారు. జనసేన పార్టీ సమావేశం ప్రారంభానికి ముందు పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 13 కిలోల కూల్ కేకును షేక్. రియాజ్,కంది. రవి శంకర్, చిట్టెం.ప్రసాదు, ముత్యాల కళ్యాణ్, పిల్లి.రాజేష్, బొందుల.శ్రీదేవి, శిరీష తదితరులు కట్ చేసి పార్టీ నేతలు,కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు రియాజ్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జనసేనాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకవైపు కృషి చేస్తూ ఉంటే, ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోయి రాజకీయంగా ఆత్మ రక్షణలో పడిన వైకాపా నేతలు ఆయన పట్ల అనుచితంగా మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. గత ఎన్నికల్లో ఉమ్మడి కూటమి నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే సంకల్పంతో పని చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల విషయంలో వాస్తవ పరిస్థితులను జీర్ణించు కాలేని వైకాపా నేతలు అవాకులు,చెవాకులు మాట్లాడుతూ ఉండటాన్ని ఆయన తప్పు పట్టారు. 2019-24 మధ్య కాలంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 151మంది ఎమ్మెల్యేలతో విరాజిల్లిన వైకాపాను కేవలం 11 మంది ఎమ్మెల్యేలకే పరిమితం చేయడంలో ప్రధాన భూమిక పోషించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ శక్తిసామర్థ్యాలను ఇంకా తెలుసుకోని వై.పాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ ఇటీవల కాలంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్ల అనుచితంగా మాట్లాడటం జరుగుతుందని, అనవసరంగా నోరు పారేసుకోకుండా చంద్ర శేఖర్ ఉంటే గౌరవంగా ఉంటుందని లేనిపక్షంలో ప్రజలు, జనసైనికులు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని రియాజ్ సున్నితంగా హెచ్చరించారు. మరొక



జనసేన నేత, ఒంగోలు లోని రవి ప్రియా మాల్ అధినేత కంది రవి శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో నూరుశాతం విజయం సాధించినదని అన్నారు. జన సేన నేత పవన్ కళ్యాణ్ దూరదృష్టి ఒకవైపు జన సేన పార్టీకి, మరొకవైపు ఉమ్మడి కూటమి ప్రభుత్వమునకు శ్రీరామ రక్షగా నిలుస్తుందని కితాబు ఇచ్చారు. ఇటీవల కాలంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడానికి, ప్రజలను తప్పుద్రోవ పట్టించడానికి జగన్ అండ్ కో చేస్తున్న అనాగరిక చర్యలను రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలని రవి శంకర్ సూచించారు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ముత్యాల కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అనేది ఒక వసుదైక కుటుంబం లాంటిదని, అటువంటి కుటుంబంలో పెద్దలైన నేతలు తమ వ్యక్తిగత అజెండాలను ముందు పెట్టుకొని కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న జనసేన పార్టీ కార్యకర్తలందరికీ జన సేన అధినేత పవన్ కళ్యాణ్ జెండాయే అజెండా తప్ప మరొకటి ఏమీ లేదన్నారు. జనసేన పార్టీ నేతలమని చెప్పుకునే వారు తమ వ్యక్తిగత అజెండాలను కార్యకర్తలపై బలవంతంగా రుద్ది, కార్యకర్తల మధ్య అనైతిక వాతావరణాన్ని సృష్టించి ఏదో సాధించాలని ప్రయత్నించినట్లయితే తాము చూస్తూ ఊరకుండాబోమని ఆయన సభా వేదిక సాక్షిగా హెచ్చరించారు. అనంతరం మాట్లాడిన పలువురు వీర మహిళలు జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన, ఉమ్మడి కూటమి పార్టీల భాగస్వామ్య పార్టీల నాయకులకు, కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో కూడా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపునాడు మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ మాల్యాద్రి నాయుడు, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం డైరెక్టర్ దేవళ్ళ. భాస్కర్ రావు, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిట్టెం.దుర్గా ప్రసాద్,ఒంగోలు నగర జనసేన పార్టీ నేతలు పిల్లి.రాజేష్, దండే.అనిల్ కుమార్, కోటా.మనోజ్, పర్వతరెడ్డి. కిషోర్, అడుసుమిల్లి. సుధీర్, సేనాపతి.రాంబాబు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీకి చెందిన వీర మహిళలు బొందిలి. శ్రీదేవి, సుంకరి. లక్ష్మీ, పల్లా. ప్రమీల, కోసూరి.శిరీష, నక్కా.ప్రమీల, ఏ.వాసుకి తదితరులతో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. సమావేశం అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్.రియాజ్, జనసేన పార్టీ నేత కంది.రవి శంకర్, ఒంగోలు ఏ.ఎం.సి.వైస్ చైర్మన్ చిట్టెం.దుర్గా ప్రసాదు, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ముత్యాల కళ్యాణ్ తదితరుల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా వెయ్యి మందికి పైగా జనసేన పార్టీ కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, మెగా ఫ్యామిలీ అభిమానులు కుల, మతాలకు అతీతంగా పాల్గొని విందు భోజనం ఆరగించారు.

# రూ.9,355 కోట్లతో ఏడు మల్టీ విలేజ్ స్కీం ప్రాజెక్టులు

## రూ.119 కోట్లతో నీరుకొండలో తెలుగు కల్చరల్ సెంటర్
## గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్
## క్యాబినెట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



**అమరావతి, మార్చి 14 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వేసవి నేపథ్యంలో గ్రామాలకు సురక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో రూ.9,355 కోట్లతో ఏడు మల్టీ విలేజ్ స్కీం ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 76 మండలాల్లోని 65 లక్షల మందికి ఒక్కొక్కరికీ రోజుకు 55 లీటర్ల చొప్పున తాగునీరు సరఫరా చేయనున్నారు. అలాగే తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 112 గ్రామీణ నియోజకవర్గాల్లోని 3 వేల నివాస ప్రాంతాలకు సింగిల్ విలేజ్ స్కీం కింద సురక్షిత తాగునీరు అందించడానికి మరో రూ.1,814 కోట్లతో చేపట్టే 3వేల పనులకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

ఏపీ సీఎం ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (ఏపీ-సీఎంఈజీపీ) పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద 3,500 మంది మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్లకు ఆర్థిక సాయం అందించనున్నారు. ఇందుకోసం రూ.300కోట్లు ప్రతిపాదించారు. ఈ పథకం ద్వారా 17వేల మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందని అంచనా.

ఏపీఎస్పీలోని 300మంది హెడ్‌కానిస్టేబుళ్ల పోస్టులను అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా స్థాయిని పెంచాలన్నప్రతిపాదనకు గ్రీన్‌సిగ్నల్.

రాజధాని అమరావతిలోని నీరుకొండలో రూ.119.27 కోట్ల వ్యయంతో 'తెలుగు కల్చరల్ సెంటర్' నిర్మాణానికి ఆమోదం.

మిషన్ శక్తి కింద 'సఖీ నివాస్' పథకంలో కొత్తగా 30వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ల ఏర్పాటు. వీటిలో ఉద్యోగానికి వెళ్లే తల్లుల కోసం పిల్లల డే కేర్ సదుపాయం.

'ధాత్రి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' అమలు చేయనున్న 8 జిల్లాల్లో అటవీ భూమి సాగు హక్కుదారులకు 100% సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్, 90% సబ్సిడీపై స్ప్రింక్లర్ ఇరిగేషన్ సంతృప్త స్థాయిలో ఇవ్వడానికి ఆమోదం.

విశాఖలో వాణిజ్య పన్నుల శాఖకు అదనపు కమిషనర్ (ఎస్టీ) పోస్టు మంజూరు చేయడానికి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో అప్పిలేట్ కార్యాలయాల పరిధిని నోటిఫై చేయడానికి అనుమతి.

పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ కేటాయించిన 75వేల ఎకరాలు 22ఏ కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండగా, ఇందులో అభ్యంతరాలు లేని 66,157 ఎకరాలను ఆ జాబితా నుంచి తక్షణమే తొలగించడానికి గ్రీన్‌సిగ్నల్. పరిశ్రమల నిర్మాణం పూర్తయిన తర్వాత మరో 3,803 ఎకరాలను కూడా జాబితా నుంచి తొలగించనున్నారు.

51,603 ఎకరాల ప్రభుత్వ, ఇతర భూములను ఏపీఐఐసీ పేరు మీదకు మార్చేందుకు ఏకకాల అనుమతి.

అమరావతిలో రాష్ట్ర సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయ భవన సముదాయాల్లో ఎలక్ట్రికల్, ఫైర్ ప్రొటెక్షన్, లిఫ్టులు, ప్లంబింగ్ పనులకు రూ.2,316.88 కోట్లకు పరిపాలనా అనుమతులు.

క్రైం కౌంటర్
కృష్ణా

# రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 'ఇఫ్తార్ విందు' వేదిక మార్పు..



**- ఏ-ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో పవిత్ర రంజాన్ ఇఫ్తార్ విందు..**
**- కార్యక్రమ నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు..**
**-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ**

**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 14(క్రైంకౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** నెల 16వ తేదీన పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ విందు కార్యక్రమం గతంలో నిర్ణయించిన విధంగా విజయవాడలోని ఏ1-కన్వెన్షన్ సెంటర్‌లో కాకుండా ఏ-ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఇఫ్తార్ విందు కార్యక్రమానికి సంబంధించిన వేదిక మార్పు చేయడం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఇఫ్తార్ విందు లో పాల్గొనే మత పెద్దలు, ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు వేదిక మార్పును గమనించి ఏ ప్లస్ కన్వెన్షన్ కు హాజరు కావాలని ఆయన కోరారు.ఇందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన శనివారం కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇఫ్తార్ విందుకు రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, వివిధ వర్గాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరు కానున్నారని ఈ నేపథ్యంలో కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

కార్యక్రమ వేదిక వద్ద పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, శుద్ధమైన తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, అతిథులు కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అతిథులు సౌకర్యవంతంగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తిచేయాలని తెలిపారు.

ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసం నేపథ్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ సీఈవో యాకూబ్ భాషా, విజయవాడ ఆర్‌డీవో టి.వి.సతీష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, ప్రోటోకాల్ డైరెక్టర్ టి.మోహన్‌రావు, వక్ఫ్ బోర్డు అధికారులు ఆదం షఫీ, మస్తాన్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



**ఏలూరు జిల్లా ముదినేపల్లి::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::** అమరావతి నిర్మాణానికి భాగస్వాములవుతున్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైష్ణవి ఈ రోజు వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికారసిబ్బంది అమరావతి లో రాజధాని నిర్మాణానికి ప్రజలు ఒక్కొక్కరుగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని,న్యాయ వృత్తి లో పనిచేస్తున్న ప్రభుత్వ సీనియర్ న్యాయవాది,అదనపు ప్రభుత్వ న్యాయవాది రెడ్డి బంగారయ్య,పోస్టల్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న జిజ్జువరపు రాము,గురజ శివాలయం పురోహితులు ఐలూరి తారక రామ కృష్ణ,సుసర్ల శ్రీనివాస్ శర్మ,ముదినేపల్లి లోని శ్రీ భక్తాంజనేయ దేవస్థానం పురోహితులు బృందావనం పద్మాకరరావు,గురజ గ్రామ మహ్మదీయ మాత భోదకులు అబ్దుల్ వహాబ్ తదితరులుతమవంతుగా చంద్రన్న రాజధాని నిర్మాణానికి తమ,తమ వంతుగా ఒక్క రోజు జీతాన్ని సీ.అర్.డీ.ఏ. బ్యాంకు ఖాతాకి క్యూ.అర్.కోడ్ ద్వారా జమ చేశారు, అనంతరం న్యాయ వాది రెడ్డి బంగారయ్య మాట్లాడుతూ అమరావతి నిర్మాణాభివృద్ధికి చంద్రన్న చేస్తున్న కృషికి బాసటగా తెలుగింటి ఆడపడచు గా 2 వసారి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ గా నిర్మించిన చంద్రన్న నిర్ణయం పై తన వంతుగా రాజధాని నిర్మాణానికి ఎనలేని సేవ చేస్తున్న అంబుల వైష్ణవి ఆమె తండ్రి మనోజ్ లు అమరావతి నిర్మాణం లో భాగస్వామ్యులవుతున్న ప్రతివొక్కరికి కాళ్ళు కడిగి,దుస్సాలువాలతో సత్కరించి,పాదాపూజ చేస్తూ ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని,ప్రపంచ దేశాలలోనే అమరావతి అగ్రగామిగా నిలుస్తుందని,ఎన్.డీ.ఎ.కూటమి ద్వారా చంద్రన్నకే సాధ్యమన్నారు

# ఉగాదికి ముందుగానే శ్రీగిరికి భక్తుల తాకిడి

**మార్చి 14 క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీశైలంలోని భ్రమరాంబికా దేవిని కన్నడిగులు తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తారు. ఏటా ఉగాది ఉత్సవాల్లో అమ్మవారికి వీరు పుట్టింటి సారె (పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలు, ఒడి బియ్యం) సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. దీనికోసం వేలసంఖ్యలో భక్తులు వందలాది కి.మీ.పాదయాత్ర చేస్తూ శక్తిపీఠానికి చేరుకుంటారు. కన్నడ భక్తులతో నల్లమల పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. వారు చేస్తున్న శివ నామస్మరణలతో ఆటవీ ప్రాంతం మార్మోగుతోంది. శతాబ్దాల నుంచి కొనసాగుతున్న ఆచారంలో భాగంగా ఉగాది పర్వదినానికి ముందే కన్నడిగులు శ్రీశైలానికి చేరుకొంటున్నారు.

శ్రీశైలంతో అనుబంధం

శివభక్తురాలైన భ్రమరాంబ కన్నడిగురాలు. కలలో కనిపించిన పరమేశ్వరుడిని వరించింది. శివుడు ఆమెకు ఓ భ్రమరాన్ని(తుమ్మెద) చూపించి అది నిలిచిన ప్రదేశానికి వస్తే తానే వరిస్తానని స్వప్నంలో చెప్పడంతో భ్రమరాంబా దేవి ఆ తుమ్మెదను అనుసరించింది. శ్రీశైలం వద్ద ఆగిన తుమ్మెద సమీపంలోనే ఆమె వచ్చి నిలబడింది. అదే సమయంలో వృద్ధుడి రూపంలో వచ్చిన పరమేశ్వరుడు తానే స్వప్నంలో కనిపించినట్లు చెప్పడంతో భ్రమరాంబ ఆయన్ను వివాహమాడింది. అందుకే నేటికీ శ్రీశైలంలో వృద్ధ మల్లికార్జునస్వామికి ప్రత్యేక ఆలయం ఉంది. భ్రమరాంబికా దేవిని మల్లికార్జున స్వామి వరించడంతో కన్నడిగులు అమ్మవారిని తమ ఆడపడుచుగా భావిస్తారు.

వందల కిలోమీటర్ల పాదయాత్ర

కర్ణాటకలోని బైచివాల్, కణ్ణల్ని, కూడ్లి, కెంపాలి, సోలాపూర్, బాగల్‌కోట, అత్తిని, బళ్లారి, గుల్బర్గ, హుబ్లి, సింధిని, కచునూర్, అరికెరి, రాయచూర్, వంటి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వందలాది కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ శ్రీశైలానికి వస్తుంటారు. ఉగాదికి 15నుంచి 30 రోజుల ముందుగానే తమ సొంత ప్రాంతాల నుంచి బయలుదేరతారు. కొంతమంది మొక్కు చెల్లించుకోవడంలో భాగంగా కాళ్లకు పొడవైన కర్రలు ధరించి పాదయాత్ర సాగిస్తారు. అటవీశాఖ ఆంక్షల నేపథ్యంలో ఈ ఏడాది కన్నడిగులు ముందుగానే శ్రీశైలానికి చేరుకుంటున్నారు. దీంతో ఉగాదికి పది రోజుల ముందునుంచే క్షేత్రానికి భక్తుల తాకిడి మొదలైంది.

అడవిలో అక్షయపాత్ర

నాగలూటి వీరభద్రాలయం వద్ద శ్రీశైల మల్లికార్జున మల్టీపర్పస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కేంద్రం కొనసాగుతోంది. ఇందులో సుమారు 250 మంది వలంటీర్లు అన్నదాన సేవలో భాగస్వాములయ్యారు. పాదయాత్రికుల సేవలో పాలుపంచుకోవడం ఎంతో పుణ్యమని వలంటీర్లు పేర్కొంటున్నారు. భారీ వంట పాత్రల్లో నిరంతరాయంగా ఆహార పదార్థాలు తయారుచేసి పాదయాత్రికులకు



వడ్డిస్తున్నారు. గత 19ఏళ్లగా ఏటా అన్నదాన సేవలు చేపట్టి నిత్యం వేలాది మంది ఆకలి తీరుస్తున్నారు. ఈ సేవకు ఏడాదికి దాదాపు రూ.80 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇందులో 20శాతం వరకూ విరాళాలుగా వస్తుండగా, మిగిలిన మొత్తాన్ని ట్రస్టు సభ్యులే సర్దుబాటు చేస్తున్నారు.

ఆత్మకూరు నుంచి శ్రీశైలానికి..

సుదూర ప్రాంతాల నుంచి కాలినడకన నంద్యాల జిల్లా ఆత్మకూరుకు వచ్చే కన్నడిగులు అక్కడినుంచి వెంకటాపురం గ్రామానికి చేరుకొని, అక్కడ కొంతసేపు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం అటవీ మార్గంలో బైర్లూటి వీరాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శిస్తారు. తర్వాత నాగలూటి వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. తర్వాత 16 కి.మీ. దూరంలో ఉన్న పెచ్చెర్వు చెంచు గిరిజన గూడేనికి చేరతారు. అక్కడి నుంచి అడవిలో 18 కి.మీ. నడిచి భీమునికొలను, మరో 5 కి.మీ. దూరంలో హఠకేశ్వరం, ఆ తర్వాత 6 కి.మీ. దూరం పాదయాత్ర చేసి శ్రీశైల మహాక్షేత్రానికి చేరుకుంటారు.

కోర్కెల కొండలో మొక్కులు

శ్రీశైలానికి చేరుకొనే అటవీ మార్గాన ఉన్న పెద్దచెరువు, భీముని కొలను మధ్యలో వెలసిన కోర్కెల కొండలో కన్నడిగులు తమ ఆచార సంప్రదాయలను నేటికి కొనసాగిస్తున్నారు. తమ మనసులోని కోర్కెలు నెరవేరాలంటూ అక్కడి వృక్షాలకు కాషాయరంగు వస్త్రంతో ఊయల కట్టి అందులో ఏదైనా వస్తువును ఉంచి నమస్కరిస్తారు. మరికొందరు సొంతింటి కలను నిజం చేసుకునేందుకు అక్కడ ఉన్న కొండరాళ్లను ఒకదానిపై ఒకటిగా అమర్చుతారు. మరికొందరు సంతానప్రాప్తి కోసం తమ మొక్కులను ఈ కొండపైనే తీర్చుకుంటారు. శ్రీగిరిపై ఈ ఆచారాన్ని మొదటిసారిగా కన్నడగులే ప్రారంభించారు.

# పదోతరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు పంపిణీ చేసిన చైర్మన్ చిట్టిబాబు..

**విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ చిట్టిబాబు..**



**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,మార్ 14(క్రైం కౌంటర్ డెస్క్ ):** పదవతరగతి పరీక్షలు మార్చ్ 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న తరుణంలో ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు కొండపల్లి పురపాలక చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు హాల్ టికెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి పదవతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలంటే మంచి మార్కులతో పాటు, మంచి నడవడిక కూడా అవసరమని విద్యార్థులకు సూచించారు.ఈ పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అందరూ పరీక్షలు మంచి రాయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ చనుమోలు నారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌పీజీ సరఫరాపై మంత్రుల కీలక సమావేశం



**అమరావతి, మార్చి 14:** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఎల్‌పీజీ సరఫరాపై ఏపీ ప్రభుత్వం నిత్యం పర్యవేక్షణ చేస్తోంది. దీనిలో భాగంగా నేడు(శనివారం) సివిల్ సప్లైస్ భవన్‌లో పౌర సరఫరాలశాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి అచ్చెన్నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా అంశంపై విస్తృత చర్చ జరిగింది.రాష్ట్రంలో ఈనెల 12వ తేదీ నాటికి ఎల్‌పీజీ నిల్వలు 17,962 మెట్రిక్ టన్నులుగా ఉన్నాయి. మొత్తం ఎల్‌పీజీ కనెక్షన్లు 161.19 లక్షలకు చేరాయి. ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా సరఫరా అంతరాయం లేదని అధికారులు స్పష్టం చేశారు. భారత్ వినియోగించే ఎల్‌పీజీలో 60 శాతం దిగుమతులు మాత్రమే. వాటిలో 90 శాతం హోర్ముజ్ జలసంధి మార్గం ద్వారా వస్తాయి. ఈ నేపథ్యంలో రిఫైనరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తి పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తి పూర్తి స్థాయిలో కొనసాగుతోందని కేంద్రం పేర్కొంది. దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఎల్‌పీజీని పూర్తి స్థాయిలో గృహ వినియోగదారులకు మళ్లించాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఆసుపత్రులు, విద్యాసంస్థలకు నాన్-డొమెస్టిక్ ఎల్‌పీజీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. రెస్టారెంట్లు, హోటళ్లకు ఎల్‌పీజీ కేటాయింపులపై ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ కమిటీ సమీక్ష చేస్తోంది.ఏపీలో గృహ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.935గా ఉంది. దీపం - 2 పథకం కింద అర్హులకు ఏడాదికి మూడు సిలిండర్లకు 100 శాతం సబ్సిడీ అందిస్తున్నారు. గ్యాస్ సరఫరా నియంత్రణకు మార్చి 9న నేచురల్ గ్యాస్ కంట్రోల్ ఆర్డర్ జారీ చేయగా, గృహ పీఎన్‌జీ(గ్రీ+), వాహనాల సీఎన్‌జీ(జచీ+) సరఫరాకు 100 శాతం సరఫరా కొనసాగుతోంది. ఎలాంటి కోతలు లేవు. పరిశ్రమలకు గత ఆరు నెలల సగటు వినియోగంలో 80 శాతం, ఎరువుల కర్మాగారాలకు 70 శాతం కొనసాగుతుండగా.. రిఫైనరీలు, పెట్రోకెమికల్ యూనిట్లకు 35 శాతం సరఫరా తగ్గించారు. పానిక్ బుకింగ్, నిల్వలు చేసే పరిస్థితి మీద ఇప్పటికే ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. గృహ ఎల్‌పీజీ సాధారణ డెలివరీ సమయం రెండు నుంచి ఐదు రోజులు మాత్రమే. ఎల్‌పీజీ బుకింగ్ మధ్య గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచారు. ఇంధన సరఫరా అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలి: కొల్లు

**మార్చి 14 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉన్న ఎక్సైజ్ ఎస్సైలు ఉద్యోగ నిర్వహణలో నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఉండాలని కోరారు. నూతనంగా ఎంపికైన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లకు విజయవాడలో శుక్రవారం రాత్రి నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రానున్న కాలంలో 20లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అనంతరం ఎక్సైజ్ శాఖలో నూతనంగా ఎంపికైన 150 మందికి నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాధిపతి రాహుల్ దేవ్ శర్మ అదనపు కమిషనర్ అనసూయదేవి, అధికారులు పాల్గొన్నారు.

క్రైం కౌంటర్

సినిమా

ఆదివారం 15 మార్చి 2026




## ఆ సినిమా దెబ్బకు అండర్‌గ్రౌండ్ కు వెళ్లిపోయా..

దర్శకుడు కృష్ణవంశీ తన కెరీర్‌లో ఎదురైన కీలక సంఘటనలను, వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన ఖడ్గం సినిమా విడుదల సమయంలో నటుడు శ్రీకాంత్‌కు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ఆయన వెల్లడించారు. శ్రీకాంత్ దాదాపు ఏడు రోజుల పాటు అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని తెలిపారు. ప్రజలు సినిమాలోని కొన్ని అంశాలను అపార్థం చేసుకోవడం వల్లే ఈ విధమైన రియాక్షన్ వచ్చిందని కృష్ణవంశీ వివరించారు. తన చిత్రం మహాత్మా విషయంలోనూ ఇలాంటి సంఘటనలే జరిగాయని గుర్తు చేశారు. "తప్పు చేస్తున్నామని అనుకుంటేనే భయం ఉంటుంది, తప్పు చేయడం లేదనుకునే వారికి భయం ఉండదు" అని ఆయన అన్నారు. తన సినిమాలు ఒక ఆలోచనను రేకెత్తించే సీడ్ లాగా పనిచేయాలని, సమాజంలో చర్చను ప్రోత్సహించాలని కృష్ణవంశీ కోరారు.

నటుడు చిరంజీవి పట్ల తనకున్న అభిమానాన్ని కూడా కృష్ణవంశీ వ్యక్తం చేశారు. నటుడిగా చిరంజీవి ఆల్ రౌండర్ సామర్థ్యం, ఆయన ఫైట్స్, డాన్సులు, తన యూత్ వయస్సులో చిరంజీవి చూపిన ఎనర్జీ తనను ఆకర్షించాయని తెలిపారు. చిరంజీవి "నథింగ్ నుంచి ఎవ్రీథింగ్" వరకు స్వయంకృషితో ఎదిగిన విధానం, ఆయన ప్రవర్తన, మానసిక స్థితి, గ్రహణశక్తి, ఇతర నటులు, దర్శకులతో ఆయన కమ్యూనికేషన్ పట్ల తనకు గౌరవం ఉందని చెప్పారు. తన కష్టకాలంలో గోవిందుడు అందరివాడేలే సినిమాకు చిరంజీవి అవకాశం ఇవ్వడం తన జీవితంలో లభించిన ఒకే ఒక్క గొప్ప అవకాశంగా కృష్ణవంశీ పేర్కొన్నారు.

చిరంజీవి బహుమతిగా ఇచ్చిన కారుకు సంబంధించిన ప్రమాదాన్ని కూడా కృష్ణవంశీ గుర్తు చేసుకున్నారు. చిరంజీవి బహుమతిగా ఇచ్చిన కారు ప్రమాదానికి గురైందని, అయితే తాను సాధారణంగా బహుమతులు తీసుకోనని, సెంటిమెంట్ ప్రకారం తనకు ఏ బహుమతి వచ్చినా అది తన దగ్గర ఉండదని తిరస్కరించినట్లు తెలిపారు. చిరంజీవి పట్టుబట్టడంతో స్వీకరించిన ఆ కారుతో నందిగామ వద్ద ప్రమాదం జరిగిందని వివరించారు. వర్షం పడటం మొదలైన మొదటి ఐదు నిమిషాలు రోడ్డు చాలా ప్రమాదకరంగా ఉంటుందని, ఆ సమయంలో వేగంగా ప్రయాణించకూడదని ఆయన హెచ్చరించారు. డ్రైవర్ 170-180 కిలోమీటర్ల వేగంతో వెళ్తున్నప్పుడు, రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తిని తప్పించడానికి బ్రేక్ వేసి, కట్ చేయడంతో కారు మూడుసార్లు పల్టీలు కొట్టి ఆగిపోయిందని తెలిపారు. అదృష్టం వల్ల చిన్న దెబ్బలతో బయటపడ్డానని, కారు భద్రత వల్లే బతికానని కృష్ణవంశీ పేర్కొన్నారు.





## భోజనం తర్వాత పెరుగా.. మజ్జిగా?.. ఏది తింటే ఎక్కువ బెనిఫిట్స్..?

భారతీయ భోజనంలో పెరుగు లేనిదే ముద్ద దిగదు. కానీ, వేసవిలో కేవలం పెరుగు తినడం కంటే మజ్జిగ తాగడం వల్ల అదనపు ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కడుపులో మంట, గ్యాస్ సమస్యలతో బాధపడేవారికి మజ్జిగ ఒక అమృతంలా పనిచేస్తుంది. మరి పెరుగు ఎప్పుడు తినాలి? మజ్జిగలో ఏయే పదార్థాలు కలిపితే దాని శక్తి పెరుగుతుంది? అనే ఆసక్తికర విషయాలను ఇప్పుడు వివరంగా విశ్లేషిద్దాం..

1. అసిడిటీకి 'మజ్జిగ' మించినది లేదు!

మీరు తరచుగా అసిడిటీ లేదా కడుపులో మంటతో బాధపడుతుంటే మజ్జిగ ఉత్తమ ఎంపిక.

ఎందుకు?: మజ్జిగ చాలా తేలికగా ఉంటుంది ఇందులో నీటి శాతం ఎక్కువ. ఇది కడుపులోని ఆమ్లాలను తటస్థీకరించి తక్షణ ఉపశమనాన్ని ఇస్తుంది.

చిట్కా: మజ్జిగలో కాల్చిన జీలకర్ర పొడి, నల్ల ఉప్పు లేదా పుదీనా కలిపి తాగితే గ్యాస్ సమస్య చిటికెలో మాయమవుతుంది.

2. జీర్ణక్రియకు 'పెరుగు' బలం:

పెరుగులో కాల్షియం, ప్రోటీన్ సాంద్రత ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

జాగ్రత్త: ఎక్కువ పుల్లగా ఉన్న పెరుగు తింటే కొందరిలో అసిడిటీ పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఎప్పుడూ తాజా పెరుగునే ఎంచుకోండి.

3. మలబద్ధకం సమస్యకు విరుగుడు:

మలబద్ధకంతో ఇబ్బంది పడేవారికి పెరుగు, మజ్జిగ రెండూ మేలు చేస్తాయి. ఇందులోని ప్రోబయోటిక్స్ పేగుల కదలికను మెరుగుపరుస్తాయి. అయితే, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతూ మలబద్ధకాన్ని వదిలించడంలో మజ్జిగ మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది.

4. రాత్రి పూట పెరుగు వద్దు!

ఆయుర్వేదం ప్రకారం రాత్రి సమయంలో పెరుగు తినడం వల్ల జీర్ణక్రియ మందగించవచ్చు. రాత్రి పూట పెరుగు తీసుకోవడం వల్ల కఫం పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అసిడిటీ సమస్యకు మజ్జిగ అత్యంత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

గుర్తుంచుకోవాల్సిన విషయాలు:

ఎప్పుడూ తాజా పెరుగునే వాడండి. పులిసిన పెరుగు వల్ల వికారం కలిగే ప్రమాదం ఉంది.అమితంగా తీసుకోవడం వల్ల కూడా కొన్నిసార్లు జీర్ణ సమస్యలు రావచ్చు.

పెరుగును బాగా చిలికి, వెన్న తీసేసి, తగినంత నీరు కలిపిన మజ్జిగ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం. గమనిక: ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. తీవ్రమైన అసిడిటీ లేదా గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు తమ వైద్యుని సంప్రదించి తగిన ఆహార నియమాలు పాటించాలి.



## ఈ పచ్చి నిజం అస్సలు వదలరు..

భారతీయ వంటకాల్లో పచ్చి మిరపకాయల వాడకం చాలా సాధారణం. చాలా మంది ప్రతిరోజూ ఒకటి లేదా రెండు రుచి కోసం పచ్చి మిరపకాయలను తింటారు.. పచ్చి మిరపకాయలు ఆహారాన్ని కారంగా, రుచికరంగా మార్చడమే కాకుండా, శరీరానికి ప్రయోజనకరంగా భావించే అనేక పోషకాలను కూడా కలిగి ఉంటాయి. వాటిలో విటమిన్ సి, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ గణనీయమైన మొత్తంలో ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం వరకు అనేక విధాలుగా సహాయపడతాయి.

అయితే, చాలా మంది రోజూ రెండు పచ్చిమిరపకాయలు తినడం వల్ల లేదా ఒకేసారి తినడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావం కలుగుతుందో తెలిస్తే.. ఆశ్చర్యపోతారు. కొందరు ఇది జీవక్రియను వేగవంతం చేస్తుందని, బరువును నియంత్రించడంలో సహాయపడుతుందని నమ్ముతారు.. మరికొందరు ఎక్కువ మిరపకాయలు తినడం వల్ల గ్యాస్, గుండెల్లో మంట లేదా కడుపు సమస్యలు వస్తాయని అంటున్నారు. రోజూ రెండు పచ్చిమిరపకాయలు తినడం వల్ల కలిగే ప్రభావాల గురించి మీరు ఆసక్తిగా ఉంటే.. ఈ వ్యాసం మీ కోసమే. ఇక్కడ, పచ్చిమిరపకాయలు తినడం ప్రయోజనకరంగా ఉంటుందా లేదా హానికరంగా ఉంటుందా..? అనే విషయాలను నిపుణుల నుంచి తెలుసుకుందాం.

నిపుణులు ఏమంటున్నారు?

డైటీషియన్ లిమా మహాజన్ సోషల్ మీడియాలో ఒక వీడియో పోస్ట్ చేశారు. ఈ వీడియోలో, మీ రోజువారీ భోజనంలో రెండు పచ్చి మిరపకాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే ప్రత్యేక సమ్మేళనం ఉంటుందని, ఇది శరీరానికి మేలు చేస్తుందని పోషకాహార నిపుణుడు చెప్పారు. నిజానికి, క్యాప్సైసిన్ శరీరంలో థర్మోజెనిసిస్ ప్రక్రియను పెంచుతుంది. ఇది జరిగినప్పుడు, శరీరం వేడిని ఉత్పత్తి చేయడానికి ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది.. ఇది ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది. సరళంగా చెప్పాలంటే, పచ్చి మిరపకాయలు తినడం వల్ల శరీరం ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది.. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

## ఐపీఎల్ మొదలవ్వకముందే వికెట్ డౌన్..

ఐపీఎల్ 2026 సందడి మొదలవ్వకముందే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు గట్టి షాక్ తగిలింది. టోర్నీ ప్రారంభానికి కేవలం రెండు వారాల సమయం మాత్రమే ఉండగా, ఆ జట్టు మెంటార్‌గా ఉన్న ఇంగ్లాండ్ మాజీ దిగ్గజ బ్యాటర్ కెవిన్ పీటర్సన్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఈ సీజన్‌లో తాను ఢిల్లీ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐపీఎల్ వేదికగా ఎదిగి, గతంలో ఢిల్లీ జట్టుకే ప్రాతినిధ్యం వహించిన పీటర్సన్, జట్టును వీడటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

పీటర్సన్ తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఆయన హిందీలో పోస్ట్ చేయడం విశేషం. మెంటార్ బాధ్యతలకు కేటాయించాల్సిన సమయం ప్రస్తుతం తన వద్ద లేదని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఐపీఎల్ ప్రేమికులకు ఆయన ఒక తీపి కబురు కూడా చెప్పారు. మెంటార్‌గా జట్టు పక్కన ఉండకపోయినా, కామెంట్రీ బాక్స్‌లో కూర్చుని తన గొంతుతో అభిమానులను అలరిస్తానని పీటర్సన్ హామీ ఇచ్చారు. "ఈ సీజన్‌లో నేను ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా ఉండలేను. ఈ పనికి కావాల్సిన సమయాన్ని నేను కేటాయించలేకపోతున్నాను. ఆటగాళ్లందరికీ ఆల్ ది బెస్ట్. అయితే మిమ్మల్ని కామెంట్రీ బాక్స్‌లో కలుస్తాను. ఐపీఎల్ ప్రపంచంలోనే అత్యుత్తమ లీగ్. మిమ్మల్ని త్వరలోనే చూడాలని ఉంది" అంటూ పీటర్సన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. గత సీజన్‌లో పీటర్సన్ మెంటార్‌గా ఉన్నప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ ప్రదర్శన పర్వాలేదనిపించింది. సీజన్ ప్రారంభంలో అదరగొట్టినా, చివర్లో తడబడటంతో కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ అవకాశాన్ని కోల్పోయి ఐదో స్థానంలో నిలిచింది.

ఐపీఎల్ ప్రారంభానికి కేవలం 14 రోజుల ముందు ఇలాంటి కీలక వ్యక్తి దూరం కావడం ఢిల్లీ క్యాపిటల్స్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రిషబ్ పంత్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు ఈసారి ఎలాగైనా కప్పు కొట్టాలని పట్టుదలతో ఉంది. ఇప్పుడు పీటర్సన్ స్థానంలో కొత్త మెంటార్‌ను తీసుకుంటారా లేక ఉన్న కోచింగ్ స్టాఫ్‌తోనే ముందుకు వెళ్తారా అన్నది వేచి చూడాలి. ఏదేమైనా పీటర్సన్ మెరుపు విశ్లేషణలు కామెంట్రీ బాక్స్ నుంచే వినాల్సి రావడం ఢిల్లీ అభిమానులకు కాస్త నిరాశ కలిగించే విషయమే.



## రోహిత్, కోహ్లీలకు అదే లాస్ట్ ఛాన్స్..

భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ప్రస్తుతం స్వర్ణయుగాన్ని ఆస్వాదిస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టీ20 వరల్డ్ కప్ 2026 వంటి రెండు భారీ ఐసీసీ టైటిళ్లను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. అతి తక్కువ కాలంలోనే రెండు ఐసీసీ ట్రోఫీలు సాధించిన తొలి భారతీయ కోచ్‌గా గంభీర్ రికార్డు పుటల్లోకి ఎక్కారు. అయితే, టీమిండియా మాజీ సారథి సౌరవ్ గంగూలీ మాత్రం గంభీర్ అసలు సిసలు పరీక్ష ఇంకా ముందుందని అభిప్రాయపడ్డారు.

సౌరవ్ గంగూలీ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. వైట్ బాల్ క్రికెట్‌లో గంభీర్ వ్యూహాలకు 2027 వన్డే ప్రపంచకప్ అతి పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. ఈ టోర్నీ సౌతాఫ్రికా వేదికగా జరగనుండటమే దీనికి ప్రధాన కారణం. అక్కడి పిచ్‌లు, వాతావరణ పరిస్థితులు ఉపఖండపు జట్లకు అంత తేలికగా లొంగవు. పేస్, బౌన్స్‌కు అనుకూలించే ఆ పిచ్‌లపై టీమిండియాను ప్రపంచ విజేతగా నిలపడమే గంభీర్ నాయకత్వానికి అసలైన గీటురాయి అని గంగూలీ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జట్టు ఉన్న ఫామ్‌ను చూస్తుంటే గంభీర్ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మనందరికీ గుర్తున్నట్లుగా.. 2023 వన్డే ప్రపంచకప్‌లో భారత్ వరుస విజయాలతో ఫైనల్ చేరినా, దురదృష్టవశాత్తూ ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. ఆ గాయం అభిమానుల గుండెల్లో ఇంకా పచ్చిగానే ఉంది. ఆ లోటును 2027లో భర్తీ చేయాలని భారత్ పట్టుదలతో ఉంది. అంతేకాకుండా, 2027 ప్రపంచకప్ భారత దిగ్గజ ఆటగాళు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు చివరి మెగా టోర్నీ అయ్యే అవకాశం ఉంది. ఈ దిగ్గజాలకు ఘనమైన వీడ్కోలు పలకాలంటే ట్రోఫీ గెలవడం గంభీర్‌పై ఉన్న అదనపు ఒత్తిడి అని గంగూలీ విశ్లేషించారు.

కేవలం వైట్ బాల్ క్రికెట్ మాత్రమే కాకుండా, టెస్ట్ క్రికెట్‌లోనూ గంభీర్ తన ముద్ర వేయాలని గంగూలీ సూచించారు. ముఖ్యంగా పిచ్‌ల గురించి ఎక్కువగా ఆలోచించకుండా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆడేలా జట్టును సిద్ధం చేయాలని కోరారు. పిచ్ స్వభావాన్ని మెదడులో నుంచి తీసేసి, సహజసిద్ధమైన ఆట తీరుపై దృష్టి పెడితే టెస్టుల్లోనూ భారత్ అగ్రస్థానంలో ఉంటుందని సూచించారు. గంభీర్ ఒక అద్భుతమైన కోచ్ అని, ఆయనకు తగినంత సమయం ఇస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారని గంగూలీ పూర్తి మద్దతు ప్రకటించారు.




Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In